# చుక్క.. ముక్క.. రూ.2వేలు



**నగరంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నా..నేతలు, పార్టీల కార్యకర్తలు క్యాష్‌కొట్టు ఓటు పట్టు అన్నట్లు పావులు కదుపుతున్నారు. ఇక ఓటర్లను మద్యం మత్తులో నింపేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే వైన్‌షాపులు బంద్ అయ్యాయి. సీ విజిన్ ద్వారా ఎవరు ఫిర్యాదు చేసినా, వెంటనే యాక్షన్ తీసుకుంటున్నామని ఈసీ చెబుతోంది. ప్రలోభాలకు గురిచేసినా, డబ్బు, మద్యం ఇతరాత్ర ఏమైనా ఉంటే నిర్భయంగా కంప్లయింట్ చేయవచ్చని ఎన్నికల కమిషన్ కోరుతోంది. డబ్బు, మద్యం పంపిణిపై ఈసీ గట్టి నిఘా పెట్టింది. మరోవైపు నగరంలో వాహనాల తనిఖీ ముమ్మరంగా సాగుతోంది. సరిహద్దుల్లో ఏక్కడికక్కడ చెక్ పోస్టు పెట్టారు. ఫోర్ వీలర్, టూ వీలర్ తేడా లేకుండా తనిఖీ చేస్తున్నారు.ఈసీ నిబంధనల మేరకు నాన్ లోకెల్స్ నియోజకవర్గానికి చెందిన నేతలు వెంటనే అక్కడి నుంచివ ఎళ్లిపోతున్నారు.**

హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త: ఓటును నోటుతో కొనే పర్వం పతాక స్థాయిలో చేరుకుంది. పోలింగ్ తేదీకి రెండు రోజుల ముందే మద్యం షాపులు బంద్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశించినా..మద్యం ఏరు లైపారుతోంది. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ఒక్కో ఓటుకు రూ.1000 నుంచి రూ.2000 కూడా పంపిణి చేశారు. అంతేకాకుండా మద్యం బాలిళ్లు కూడా పంపిణి చేసి ఓటర్లను ఆకర్షిస్తున్నారు. నడిబజారులో ఓటనే వజ్రాయుధాన్ని చిల్లర పైసలకు కొనే సామదాన దండోపాయం భీకరంగా సాగుతోంది. నోట్ల కట్టలతో ఐదేళ్ల ప్రజల భవిష్యత్తును తాకట్టుపెట్టే బేరం రంజుగా జరుగుతోంది. ఏ ఒక్క ఓటునూ వదులుకోవడానికి సిద్ధంగాలేని అభ్యర్థులు ధనాన్ని వెదజల్లేందుకు వెనకాడ్డంలేదు. పోటాపోటీ రాజకీయంలో ప్రతీ ఓటు కీలకమైనదని భావిస్తున్న అభ్యర్థులు..ఏ చిన్న అవకాశాన్నీ మిస్ చేసుకోవడానికి రెడీగా లేరు. వచ్చే ఐదేళ్ల కాలానికి కీలకమైన సమయంలో ప్రతీ క్షణాన్ని ఎంతో విలువైనదిగా లెక్కకడుతూ ఓటుకు నోటు చొప్పునా కొనేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ప్రచారపర్వం ముగిసిన నుండి నోట్ల సంచులు, ఓటర్ల జాబితాను వెంటబెట్టుకుని ఇల్లిళ్ల తిరగడం మొదలుపెట్టారు. కొన్ని చోట్ల డబ్బులు అందలేదని ఓటర్లు ఘర్షణలకు కూడా దిగుతున్నట్లు సమాచారం.

కుల సంఘాలు, మహిళా సంఘాలను ఆకట్టుకునేందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. డబ్బు, మద్యం ఇలా వారు ఏది కోరితే వాటిని ఇచ్చేందుకు డబ్బులు వెదజల్లుతున్నారు. గంపగుత్తగా ఓట్లు వేయించుకునేలా కుల సంఘాలపై కాసుల వల కురిపిస్తున్నారు. ఓటర్ల సంఖ్యను బట్టి సింగిల్ పేమెంట్‌తో సెటిల్మెంట్ చేసుకునేందుకు సై అంటే సై అంటున్నారు. పంపకాల సమయంలో పోలీసులు, ఇతర ఎన్నికల పర్యవేక్షణ అధికారులకు చిక్కకుండా ఉండేందుకు పకడ్బంది ఏర్పాట్లు సెల్ చేసుకుంటున్నారు.

అసలే బుధవారం ఎన్నికల సైలెంట్ డే..గురువారం పోలింగ్ కావడంతో ఇంకా ఎక్కువగా పంపకాలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న పోలీసులు నగరవ్యాప్తంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టారు. ఫోర్ వీలర్, టూ వీలర్ తేడా లేకుండా తనిఖీ చేస్తున్నారు.

## అసెంబ్లీ ఎన్నికలు.. జోరుగా బెట్టింగులు




హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త: ఏ సీజన్ అయినా క్యాష్ చేసుకునే బెట్టింగ్ రాయుళ్లు.. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలపై పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్నాయి. గురువారం పోలింగ్ జరగనుండగా.. డిసెంబరు 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, ఎన్నికల ఫలితాలపై నగరంలో జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. బిఆర్ ఎస్ హ్యాట్రిక్ కొడుతుందా? కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన తర్వాత బోనీ కొడుతుందా? అంటూ భారీగా పందెం కాస్తున్నారు. మరోవైపు, కామారెడ్డిలో గెలిచేది కెసిఆరా? లేదా రేవంత్‌రెడ్డియా? గజ్వేల్‌లో విజయం కెసిఆర్ వర్తిస్తుందా? ఈటల రాజేందర్ వైపు జనం మొగ్గుచూపుతారా? కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి పరిస్థితి ఏంటి? నల్గొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధిస్తారా? కెసిఆర్, కేటీఆర్, హారీష్‌రావుల మెజార్టీ ఎంత ఉండొచ్చు? ఇలా అనేక రకాలుగా బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంతో పాటు టాప్ లీడర్ల గెలుపు, ఓటమిలపై కూడా అభ్యర్థుల వారీగా ఒకటికి మూడు రెట్లే ఇస్తాం ఒకటికి రెట్టింపు ఇస్తామంటూ పందెం కాస్తున్నారు బెట్టింగ్ రాయుళ్లు.

## మహేశ్వరం నియోజకవర్గంలో పోలింగ్‌కు సర్వం సిద్ధం



సరూర్‌నగర్, నవంబర్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా కిందకు వచ్చే కీలక నియోజకవర్గాల్లో ఒకటైన మహేశ్వరం నియోజకవర్గంలో పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అత్యధిక ఓటర్లు గల ఈ నియోజకవర్గంలో శుక్రవారం జరిగే పోలింగ్‌కు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సరూర్‌నగర్ స్టేడియంను కేంద్రంగా చేసుకొని అక్కడి నుండే పోలింగ్ సిబ్బందిని నియోజకవర్గంలో వారికి నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు పంపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రితో ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్ళారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో మొత్తం 511 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని ఒక్కో బూత్‌కు నలుగురు తక్కువ కాకుండా సిబ్బందిని నియమించారు. మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీ గల బాలాపూర్ రెవెన్యూ మండలంలో 245 పోలింగ్ కేంద్రాలు, మహేశ్వరం మండల పరిషత్, తుక్కుగూడ మున్సిపాలిటీ గల మహేశ్వరం రెవెన్యూ మండలంలో 72 పోలింగ్ కేంద్రాలు, కందుకూరు మండల రెవెన్యూ మండలంలో 61 పోలింగ్ కేంద్రాలు, సరూర్‌నగర్, ఆర్‌కెపురం జిహెచ్‌ఎంసి డివిజన్లు గల సరూర్‌నగర్ రెవెన్యూ మండలంలో 133 కేంద్రాలు పోలింగ్ కోసం ఏర్పాటు చేశారు. అయితే ఈ కేంద్రాలన్నింటికీ బుధవారం సాయంత్రానికి సంబంధిత పోలింగ్ సిబ్బందిని ప్రత్యేక బస్సుల్లో సామగ్రితో సహా తరలించారు. నియజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్ళు, వార్డు కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ భవనాల్లో పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. అయితే ఆయా కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించే ఏర్పాట్లు కూడా చేశారు. పోలింగ్ సందర్భంగా నియోజకవర్గంలో సెక్టార్ అధికారులను నియమించారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది.

**మొత్తం ఓటర్లు 5,46,577 మంది..** మహేశ్వరం నియోజకవర్గంలో పోలింగ్ నాటికి మొత్తం 5,46,477 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 2,81,203 మంది, మహిళలు 2,65,307 మంది, థర్డ్ జెండర్‌లు 67 మంది ఉన్నారు. ఓటర్లలో అత్యధికంగా మీర్‌పేట్, జిల్లెలగూడ, బడంగ్‌పేట్, జల్‌పల్లి మున్సిపాలిటీలు గల బాలాపూర్ రెవెన్యూ మండలంలో మొత్తం 3,03,804 మంది ఉండడం విశేషం. అందులో పురుషులు 1,56,091, మహిళలు 1,47,647, థర్డ్ జెండర్లు 56 మంది ఉన్నారు. తరా ్వత స్థానంలో సరూర్ నగర్, ఆర్‌కెపురం డివిజన్లు గల సరూర్‌నగర్ రెవెన్యూ మండలంలో ఓటర్లు మొత్తం 1,25,788 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 65,576 మంది, మహిళలు 60,209 మంది, థర్డ్ జెండర్‌లు ముగ్గురు ఉన్నారు. ఇకపోతే మహేశ్వరం రెవెన్యూ మండలంలో మొత్తం 65,945 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 33,604 మంది, మహిళలు 32,334 మంది, థర్డ్ జెండర్ ఏడుగురు ఉన్నారు. కందుకూరు మండలంలో అత్యల్పంగా 51,040 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 25,932 మంది, మహిళలు 25,107 మంది, థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు.





హైదరాబాద్ వార్త

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్**

**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో 2,439పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**జిల్లాలో వాప్తంగా 28,19,067మంది ఓటర్లు**

**జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న 126 మంది అభ్యర్థులు**

**ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ గురువారం (30న) జరిగే ఎన్నికల నిర్వాహణ కోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా వ్యాప్తంగ 2,439పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ (మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్) నియోజకవర్గాల్లో మొత్తం 28,19,067మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి 22మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మేడ్చల్ బిజెపి అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి(బిజెపి), కాంగ్రెస్ అభ్యర్థిగా తోటకూర వజ్రేశ్‌యాదవ్(కాంగ్రెస్), చామకూర మల్లారెడ్డి(బిఆర్ఎస్), మల్లెపోగు విజయరాజు(బిఎస్‌పి), చింతల అంకాలమ్మ(భరోసా పార్టీ), జాకట శ్రీనివాస్(రాష్ట్ర సమన్వప్రజాపార్టీ), ఎంఎల్ఎదానన్న (తెలంగాణ రాజ్యసమితి), బోయిని దుర్గప్రసాద్‌యాదవ్( శ్రమజీవిపార్టీ), మార్టిన్ ముడి (మార్కిస్ట్ కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌ఇండియా), డాక్టర్ మమ్మద్ ముస్లీఉద్దీన్ (దేశ్ జనహిత్‌పార్టీ), ఆర్.రాజ్‌కమల్‌మహారాజ్(ధర్మసమాజ్ పార్టీ), ఒరుగంటి వెంకటేశ్వర్లు (భారత చైతన్యయువజన పార్టీ), ఎస్.అనిల కుమార్ (స్వతంత్ర), కంటె సాయన్న (స్వతంత్ర), కె.పెంటాచారి (స్వతంత్ర), గడ్డం శ్యామ్‌ప్రసాద్(స్వతంత్ర), నీతష్ చారి మాసోజి(స్వతంత్ర), మిట్ట నర్సయ్యగౌడ్(స్వతంత్ర), రామచర్ల శ్రీకాంత్ (స్వతంత్ర), సదానందం గడ్డం (స్వతంత్ర), షామైక్ సారిల్ల (స్వతంత్ర), హమీద్ ఉల్ హక్ చౌదరి(స్వతంత్ర) అభ్యర్థులు మేడ్చల్ నుంచి పోటీలో ఉన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గంలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్‌లో 22మంది అభ్యర్థులు, మల్కాజ్‌గిరిలో 33మంది అభ్యర్థులు, కుత్బుల్లాపూర్‌లో 15మంది అభ్యర్థులు, కూకట్‌పల్లిలో 24మంది అభ్యర్థులు, ఉప్పల్‌లో 32మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మేడ్చల్‌లో 580పోలింగ్ కేంద్రాలు ఉండగ, 6,37,838 మంది ఓటర్లు ఉన్నారు. మల్కాజ్‌గిరిలో 411పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 4,88,984 మంది ఓటర్లు ఉన్నారు. కుత్బుల్లాపూర్‌లో 582పోలింగ్ కేంద్రాలు ఉండగ, 6,99,042మంది ఓటర్లు ఉన్నారు. కూకట్‌పల్లిలో 417పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 4,63,807మంది ఓటర్లు ఉన్నారు. ఉప్పల్‌లో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగ, ఓటర్లు 5,29,396మంది ఓటర్లు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య పెరగటంతో తరువాత 42 పోలింగ్ కేంద్రాలు కొత్తగ జిల్లాలో పెంచటం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఈ ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లు మొత్తం 28,19,067మంది ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఐదు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు, ఈవిఎం,వివిప్యాట్ల ఏర్పాటు కోసం స్ట్రాంగ్‌రూమ్‌లు,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు ఐదు చోట్ల ఏర్పాట్లు చేయటం జరిగింది. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు,పోలింగ్ జరగనుంది. డిసెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనున్నందున జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కీసర మండలం లోని హోలీమేరీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించి కూడ ఏర్పాట్లు చేస్తున్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నగర కలెక్టర్ అనీల్‌దీప్



జిల్లా వ్యాప్తంగ ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి, పర్యవేక్షణకు 16మంది నోడల్ అధికారులతో పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయటానికి టీమ్‌లను కూడ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ పలు చోట్ల తనిఖీ కేంద్రాలు చెక్‌పోస్టులను కూడ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ నగదు, మద్యం అక్రమంగ తరలించకుండ ముందస్తుగ చెక్‌పోస్టులు, గట్టి నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీలు చేస్తున్నట్లు, సంబంధిత అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**పోలింగ్ స్టేషన్‌లు**
**మొత్తం పోలింగ్ స్టేషన్లు 3986**
**మొత్తం పోలింగ్ స్టేషన్‌ల లోకేషన్లు 1688**
**మొత్తం పోలింగ్ స్టేషన్లు లోకేషన్లు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 39311665**
**పోలింగ్ స్టేషన్‌సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 5121**
**పోలింగ్ స్టేషన్లు రాచకొండ కమిషనరేట్ పరిధిలో 42**
**34,452 పోలింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు**
**టోల్ ఫ్రీ నెంబరు 19501800 599 2999(24 గంటలు)**

## మీ ఓటు మీ భవిష్యత్తు

**ఒక్క ఓటుతోనే మార్పు రావచ్చు : హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్**

హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త : నేను ఒక్కడినే ఓటు వేయకుండా ఉంటే ఏమౌతుందనే అని నిర్లక్ష్యం వద్దు, ఒక్క ఓటుతోనే మార్పు రావచ్చునని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అన్నారు. హైదరాబాద్ జిల్లాలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకుని పోలింగ్ శాతం పెంచేందుకు దోహదపడాలన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న ఉన్నప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో, ఎక్కడ పోలింగ్ స్టేషన్ ఉందో తెలుసుకోవాలంటే మీ ఫోన్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ డౌన్‌లోడ్ చేసుకుని సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ బూత్‌లో క్యూ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు పోల్ క్యూ రూట్ యాప్ ద్వారా తెలుసుకుని క్యూలైన్ లేని సమయంలో తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు తమ ఎపిక్‌కార్డును తీసుకుని పోవాలన్నారు. ఎపిక్ కార్డు ద్వారా పోలింగ్ బూత్‌లో ఓటరు గుర్తింపు తొందరగా జాప్యం లేకుండా ఓటు వేసి రావచ్చునన్నారు.

| | |
|---|---|
| నియోజకవర్గాల సంఖ్య | 15 |
| రిజర్వుడు స్థానాలు | సికింద్రాబాద్ ఎస్సీ |
| ఓటర్లు | |
| పురుష ఓటర్లు | 22,79,617 |
| మహిళా ఓటర్లు | 21,62,541 |
| ఇతరులు | 300 |
| మొత్తం | 44,42,458 |
| సర్వీసు ఓటర్లు | 404 |
| ఎన్ఆర్ఐ ఓటర్లు | 847 |
| పిడబ్ల్యుడి ఓటర్లు | 24,163 |
| 80 ఓటర్లు | 83,588 |
| ఈపి రేషియో | 744 |
| జెండర్ రేషియో | 949 |
| 18-19 యువ ఓటర్లు | 59,082 |

## ఓటు కోసం సొంతూళ్లకు..





హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త : నగరం ఖాళీ అవుతుంది. మళ్లీ దసరా వచ్చిందా అన్నట్లు జనం తండోప తండాలు సొంతూళ్లకు వెళ్లారు. గురువారం జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు కుటుంబ సమేతంగా తరలివెళ్లారు. తెలంగాణ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల నుంచి ఉద్యోగ, ఉపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటున్న ఓటర్లు..ఓటు వేసేందుకు సొంతూళ్లకు తరలివెళ్తున్నారు. దీంతో నగరంలోని మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీబస్టాంగ్ బస్టాండ్లు జనంతో కిటకిటలాడాయి. ఈ బస్టాండ్లు మాత్రమే కాదు..నగర శివారు ప్రాంతాల్లోనూ జనం రద్దీ విపరీతంగా ఉంది. ఉప్పల్, బోడుప్పల్, పఠాన్‌చెరు. ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కొంపల్లి, సుచిత్ర, బోయిన్‌పల్లి, అల్వాల్, అరాంఘర్ ప్రాంతాల్లో బస్సులు, ప్రైవేటు వాహనాల కోసం వేచి ఉంటున్నారు. ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ అయ్యాయి. దీంతో చాలా మంది శివార్లలోకి వెళ్లి ఏ బస్సు దొరికితే ఆ బస్సు ఎక్కి వెళ్లిపోతున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్య ర్థులు సైతం సొంతూరుకు వచ్చి ఓటు వేయాలని కోరుతుండటం..ఊర్లో ఉన్న వివిధ పార్టీల నేతల ఒత్తిడితో చాలా మంది ఇప్పటికే సొంతూళ్లకు చేరుకున్నారు. ప్రభుత్వం కూడా రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించడంతో వారికి కలిసివచ్చిన అంశంగా మారింది. ప్రయాణికుల రద్దీని బట్టి అదనంగా బస్సులు నడుపుతున్నామని ఆర్టీసి అధికారులు చెబుతుండగా.. బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదనవ్యక్తం చేశారు. ఎంజీబీఎస్ నుంచి ప్రతి రోజు 3,500 బస్సులు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటాయి. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 4,500 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసి అధికారులు పేర్కొంటున్నారు. ఎంజీబీఎస్‌లో ఉదయం నుంచి ప్రయాణికుల రద్దీ కొనసాగు తోంది. ముఖ్యంగా ఉమ్మడి మహ బూబ్‌నగర్, ఖమ్మం జిల్లాకు వెళ్లే వారితో ఎక్కువ రద్దీ ఉందని ఆర్టీసి అధికారులు వెల్లడించారు. ఇక సొంత కార్లు ఉన్నవారు కూడా గ్రామాలకు బయల్దేరారు. ఒకేసారి కార్లు అన్ని రోడ్లపైకి రావడంతో నగరంలో పలు చోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఓట్లు వేసేందుకు నగరవాసులు సొంతూళ్లకు వెళ్లిపోవడంతో భాగ్యనగరం బోసిపోయింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనున్న విషయం తెలిసిందే.




# ఈసారైనా పోలింగ్ శాతం పెరిగేనా?

**10సార్లు జరిగిన ఎన్నికల్లో అంతగా ఆసక్తి చూపని ముషీరాబాద్ ఓటర్లు**

చిక్కడపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం ఓటర్లు ఎన్నికలు జరిగిన ప్రతీసారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. 1978 నుంచి 2018 వరకు జరిగిన 10 దఫాలుగా జరిగిన ఎన్నికల్లో 55శాతం మించి పోల్ అవలేదు. ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషన్ వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా, ప్రచారణ ద్వారా, స్వచ్ఛంద సంస్థలు ఇలా ఎవరికి వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రజలను చైతన్యం చేయడానికి ముందుకు వచ్చినా కూడా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడానికి పెద్దగా ఆసక్తి చూపని పరిస్థితి కనిపించింది. దీంతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే వివిధ పార్టీల కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పోలింగ్ కేంద్రం సమాచారం, పోలింగ్ స్టేషన్ వివరాలు, పోలింగ్ బూత్ నెంబర్, స్లిప్పులతో సమాచారంతో కాగితాలు అందించినా కూడా నేరుగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి కనబర్చడం లేదు. 1978 సంవత్సరంలో 65.60శాతం, 1983లో 53.1శాతం, 1989లో 55.8శాతం, 1994లో 54.6శాతం, 1999లో 54.7శాతం, 2004 సంవత్సరంలో 53.6శాతం, 2009 సంవత్సరంలో 54.9శాతం, 2014లో 54.9శాతం, 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 52.9శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ విధంగా పదిసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం ఓటర్లు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును వినియోగించు కోవడానికి ముందుకు రాని పరిస్థితి ఉంది. కనీసం బుధవారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనైనా పెద్దసంఖ్యలో ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇటు రాజకీయ పార్టీల నాయకులు, అటు ఎన్నికల సంఘం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కోరుకుంటున్నారు.

# శాసనసభ ఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు



**చిక్కడపల్లి ఏసీపీ ఎ.యాదగిరి**

చిక్కడపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా భారీ బందోబస్తు ఏర్పాటు చేయబోతున్నట్లు చిక్కడపల్లి పోలీసు సబ్ డివిజన్ ఏసీపీ ఎ.యాదగిరి వివరించారు. మంగళవారం చిక్కడపల్లిలోని ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల93వేల మంది ఉన్నారని, ఇందులో 1.50 లక్షల మంది పురుషులు, 1.40లక్షల మంది పురుషులు, 12 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారన్నారు. మొత్తం 274 పోలింగ్ కేంద్రాలున్నాయని, ఒక్కో కేంద్రం వద్ద రెండు నుంచి నాలుగు పోలీసులు పహారాగా ఉంటారని, ఇందులో 22 క్రిటికల్ కేంద్రాలుగా గుర్తించి ఈ కేంద్రాల్లో కొత్త ఎక్కువ మొత్తంగా బందోబస్తు కేటాయిస్తున్నామన్నారు. మొత్తం 1000మంది పోలీసులు బందోబస్తులో ఉంటారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమనిబంధనలను ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఇందులో ఎవరిని ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. రూట్ మొబైల్, చెక్‌పోస్టులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, మూడు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటారన్నారు. పోలింగ్‌కు ముందు వివిధ రాజకీయ పార్టీలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బులు పంచే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, డబ్బులను సీజ్ చేయడంతో పాటు ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేరకు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# తెరపై ఎంత కఠినమో వెనుక అంత సున్నితం సూర్యకాంతం

**ఏపి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు**



రవీంద్రభారతి, నవంబరు 29 ప్రభాతవార్త : దేశంలో ఏభాషలోనైనా సూర్యకాంతంలా నటించే విలక్షణమైన నటనలో రాణించిన నటీమణులులేరని, నటనలో తనకుతానే సాటి అని, తెరపై మనకు ఆయా పాత్రల్లో ఎంత కఠినంగా కనబడుతోందో తెరవెనుక నిజజీవితం ఆమె హృదయం అంత సున్నితమని ఏపి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. సుమారు 5దశాబ్దాలుగా సినీరంగంలో విలక్షణ పాత్రలు పోషించి మెప్పిస్తున్న అన్నపూర్ణకు సూర్యకాంతం స్మారక పురస్కారమందించడం ఎంతో సబబుగా ఉందన్నారు. కాకినాడలో సూర్యకాంతం విగ్రహం ఏర్పాటుచేయాలని సూచించారు. క్రమశిక్షణకు, మహోన్నతమైన అద్భుతనటనకు మారు పేరు సూర్యకాంతం అని, మమ కారం, వెటకారం, అచ్చతెలుగు నుడికారం ఈ మూడు కలిస్తే అన్నపూర్ణ అని వక్తలన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో యువకళావాహిని నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో విలక్షణ నటి సూర్యకాంతం శతజయంతి సందర్భంగా సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, డా. కె.వి.కృష్ణకుమారి, శివనాగేశ్వరరావు, కె.వాసవదత్త రమణ, జి.మాధురి, ఎస్వీ రామారావు, సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారా యణ, ఎం.ఏ.హమీద్ తదితరులతో కలిసి ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్టు అన్నపూర్ణను ఘనంగా సన్మానించి సూర్యకాంతం స్మారక పురస్కారం, నగదు బహుమతి ప్రదానంచేశారు.

## ఓటేస్తూ సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో

# పోస్ట్ చేశారంటే చిక్కులే పడ్డట్లే..

హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త : ఓటింగ్ అనేది అత్యంత రహస్య ప్రక్రియ. ఓటర్లు నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని రాజ్యాంగం చెబుతోంది. కానీ వేసిన ఓటు ఎవరికి వేసారో అత్యంత రహ్యాంగా ఉంచి ఓటరు మహాశయుని హక్కుకు భంగం కలగకుండా చూడాలి. అయితే కొందరు ఓటు వేసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ దగ్గరే నిలబడి సెల్ఫీ ఫొటోలు తీస్తూ..దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. మరికొందరైతే..ఓటేస్తూ సెల్ఫీలు తీసుకొని వాటిని సోషల్ మీడియాలతో వైరల్ అవడానికి పోస్ట్ చేస్తూ చిక్కుల్లో పడుతుంటారు. అలాంటిది ఇప్పుడు అలా సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేసారో నేరుగా జైలుకే వెళ్లాల్సి వస్తుంది. యస్.. మీరు విన్నది నిజమే.. ఒక మరోవైపు సోషల్ మీడియా వినియోగం పెరగడంతో సెల్ఫీలు దిగి ట్విట్టర్, ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసే వారి సంఖ్య కూడా పెరిగింది. ఇక కూర్చున్నా, నిల్చున్నా, తింటున్నా..ఇలా చేసే పనేదైనా సెల్ఫీ దిగడం అనవాయితీగా మారిపోతుంది. దిగిన సెల్ఫీని స్నేహితులతో పంచుకోవడం ఎక్కువైంది. నిషేధిత ప్రాంతాల్లోనూ సెల్ఫీలు దిగుతున్న వారు కోకొల్లలు. అయితే ఈ అలవాటును ఓటేసేటప్పుడు చూపించొద్దని అధికారులు హెచ్చరి స్తున్నారు. ఎందుకంటే పోలింగ్ కేంద్రాల వద్ద సెల్ఫీ దిగడం వరకు ఒకే కానీ..లోపలికి ఫోన్ తీసుకెళ్లి, ఓటేస్తూ ఫొటో దిగినా చిక్కుల్లో పడతారని అధికారులు చెబుతున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్ తీసుకెళ్లడంపై ఎలక్షన్ కమిషన్ బ్యాన్ విధించింది. పొరపాటున లేక సిబ్బంది కళ్లుగప్పి లోపలికి ఫోన్ తీసుకెళ్ల సెల్ఫీ దిగారో ఒక మీ జీవితం జైలు పాలవుతారని హెచ్చరిస్తుంది. మీరు..ఓటేస్తూ సెల్ఫీ దిగినా..దానిని సోషల్ మీడియాలో అప్ లోడ్ చేసినా మీ ఓటును పరిగణనలోకి తీసుకోరని తెలిపింది. కాగా.. నిబంధనలు అతిక్రమించినందుకు పోలీస్ కేసు నమోదు చేస్తారు. అంతేకాదండోయ్..ఆపై జైలుకెళ్లడం, కోర్టుల చుట్టూ తిరగడం తప్పదు. ఒక మరోవైపు కళ్లు కనిపించని వారు ఓటేసేందుకు సహాయకుడిని అనుమతిస్తామని చెబుతున్నారు. కాగా..అప్పటికే ఓటు హక్కును వినియోగించుకున్న వ్యక్తినే సహాయకుడిగా అంగీకరిస్తామని చెబుతున్నారు. సదరు అంధుడు ఎవరికి ఓటేశాడనే విషయాన్ని బహిరంగ పరచ బోనని సహాయకుడిగా వెళ్లే వ్యక్తి ధృవీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అందుకే మన ఓటు మనం వేస్తే చాలు అందరికి పంచుకుందామని ఒకవేళ లోపలికి వెళ్లి సెల్ఫీ దిగారో జైలులో ఊచలు లెక్కపెడతారు చూసుకోండి జాగ్రత్తగా ఉండండి.

## కమలం గుర్తుపై ఓట్లేసి

# భారీ మెజారిటీతో గెలిపించండి

**రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి**



నార్సింగి, నవంబర్ 29 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గ సమగ్ర వికాసం కోసం ఓటర్లంతా "కమలం" గుర్తుపై ఓట్లేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఓటు హక్కు వచ్చిన ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేయాలని సూచించారు. ప్రజాస్వామ్యం మనకిచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకున్నానని, ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపిస్తే పెద్ద ఎత్తున నిదులు తీసుకు వచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని తోకల స్పష్టం చేశారు. మౌళిక వసతుల కల్పనతో పాటు పరిశ్రమలను కూడా రాజేంద్రనగర్‌కు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడుతానని తెలిపారు. ఏడేళ్లలో మైలార్‌దేవుపల్లి డివిజన్‌లో 103.కోట్లతో అభివృద్ధి చేశానని, గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఆదర్శ డివిజన్‌గా మార్చానని వివరించారు. తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచానని, ప్రజలందరూ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలన్నారు. నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, నా పనితనం ఏమిటో మీకు చూపిస్తానని తెలిపారు. 15.సంవత్సరాలలో జరుగలేని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను సాధించి ఇక్కడి విద్యార్థులు ఇక్కడే చదువకునే అవకాశంను కల్పిస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ వంటి సమర్థ వంతమైన, నీతివంతమైన పాలన కావాలంటే రాజేంద్రనగర్ నియోకవర్గ ప్రజలంతా "కమలం" గుర్తుపై ఓట్లేసి నాకు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం ఇవ్వాలని బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

## ముషీరాబాద్ నియోజకవర్గంలో

# ఎన్నికలకు అంతా సిద్ధం

ధర్నాచౌక్ నవంబరు 29 ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికలకు సంబంధించి ముషీరాబాద్ నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ వివరించారు. మంగళవారం సాయంత్రం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. మొత్తం ఓటర్లు 3,01,788 ఉండగా ఇందులో 1,55,165 పురుషులు, 1,46,607 మహిళలు, 13 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని, ఇందులో సీనియర్ సిటిజన్‌లన 6780, యువ ఓటర్లు 4568, వికలాంగులు 1659, జెండర్ రేషియో 945 ఉందన్నారు. 105 భవనాలపై మొత్తం 289 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని, ఇందులో 12 మోడల్ పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని, ఇందులో 5 అన్నివర్గాల వారు, 5 మహిళలు, ఒకరు వికలాంగులు, ఒక పోలింగ్ స్టేషన్‌ను యూత్‌కు కేటాయించడం జరిగిందన్నారు. 26 రూట్‌లలో పోలింగ్ పార్టీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. 3 క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని, బోలక్‌పూర్ డివిజన్‌లో 12 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఒక్కో కేంద్రానికి 14 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా మంగళవారం సాయంత్రం ఏవీ కళాశాల ఆవరణలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆర్ లక్ష్మీనారాయణతో పాటు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య తదితరులు పరిశీలించారు.

# నేడే అసెంబ్లీ ఎన్నికలు కంటోన్మెంట్‌లో సర్వం సిద్ధం : సిఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్,నవంబర్29 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు, ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. కంటోన్మెంట్‌లో 2 లక్షల 48 వేల 206 ఓటర్లు ఉన్నారన్నారు. వాటిపై 1 లక్ష 24 వేల 729 మంది పురుషులు, 1 లక్షల 23 వేల 570 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. 113 పోలింగ్ కేంద్రాలు, భవనాల్లో 232 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# పాతబస్తీలో గట్టి పోలీస్ బందోబస్తు



పాతబస్తీలో పర్యటిస్తున్న చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, నవంబరు 29 ప్రభాతవార్త : ఈ నెల 30వ తేది గురువారం జరగనున్న ఎన్నికల పోలింగ్ సందర్భంగా చార్మినార్ డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ తెలిపారు. పాతబస్తీలోని గుల్జారాహౌస్, చార్ కమాన్, మదీనా పలు ప్రాంతాల్లో ఏసిపి రుద్రభాస్కర్, పోలీస్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా పాతనగరంలో ముందు జాగ్రత్తగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కునడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఇన్స్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**మాల మాహానాడు పిలుపు**

సైఫాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలోని దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పలు హామీలను పొందుపరిచిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితుల సాధికారతకు సంబంధించి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌ల శాతాన్ని 18కి పెంచుతామని, మాల, మాదిగ, ఉప కులాలకు వేర్వేరుగా ప్రత్యేక కార్పోరేషన్‌లు ఏర్పాటు చేస్తామని, ఇల్లులేని నిరుపేద దళితులకు ఉచితంగా ఇళ్ళస్థలాలను పంపిణి చేసి, 6 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని, అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 12 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని, ప్రభుత్వ ప్రోక్యూర్‌మెంట్, అన్ని కాంట్రాక్ట్‌లలో ఎస్సీ, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ ప్రోత్సహాలను పొందే ప్రైవేటు సంస్థలలో రిజర్వేషన్‌ల కల్పన, అసైన్డ్ భూములు పునరుద్ధరణ ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. మొదటి నుంచి దళితుల యావత్తు కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుగా ఉండేదని, వర్గీకరణ అనే చిచ్చును అగ్రవర్ణ పార్టీలు తీసుకువచ్చి దళితుల మధ్య చిచ్చుపెట్టాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని, తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 119 అంసెబ్లీ నియోజకవర్గాల్లో దళితులు, మాల, మాల ఉపకులాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వాసవి సేవలు మరువలేనివి: వడ్లమూరి

సైఫాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: ప్రముఖ సంఘ సేవకురాలు, లోకదళ్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.వాసవి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ కొనియాడారు. మహమ్మారి కరోనా సమయంలో పేదలకు అన్నదానాలు, బియ్యం, నిత్యావసర వస్తువులు, వస్త్రాలను పంపిణి చేసి తనవంతుగా అదుకున్నారని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. బుధవారం లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో జరిగిన వాసవి సంతాప సభలో ఆయన ఆయన ప్రసంగించారు. లోక్‌దళ్ పార్టీలో మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొనసాగుతూ మహిళల హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఎంతో కృషి చేశారని, ముఖ్యంగా మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పించాలని రెండు దశాబ్దాల క్రితంమే చలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమం చేపట్టారని ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఆమె సేవలను గుర్తుచేసుకుని మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు సతీమణి వాసవి మృతి ఆయనకు, పార్టీకి తీరని లోటన్నారు. ఆమె సేవలను స్ఫూర్తిగా తీసుకుని కార్యకర్తలు సేవలు అందించాలని ఆయన సూచించారు. అంతకు ముందు వడ్లమూరి, రాజేశ్వర్‌రావు, గోపాలకృష్ణ, తదితరులు వాసవి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# మార్కెట్ డైరెక్టర్ ఇంటిపై సోదాలు





రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నారాయణ ఇంటిని సోదా చేస్తున్న పోలీసులు

అడ్డగుట్ట, నవంబర్ 29 ప్రభాత వార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత అనుచరుడు బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ ఓటర్లకు డబ్బులు పంచుతున్నాడని, ఆయన ఇంట్లో లక్షలాది రూపాయలు ఉన్నాయని ఇతర పార్టీలకు చెందిన నాయకులు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ ఏ.అంజనేయులు, కంటోన్మెంట్ ఎన్నికల ఫ్లైంగ్ సా క్వాడ్ అంబేద్కర్ నగర్‌ను చట్టుముట్టారు. నారాయణ ఇంటిని, ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న మిల్క్‌బూత్ డబ్బాను పోలీసులు క్షుణ్ణంగా సోదాలు జరిపారు. ఇంట్లో, మిల్క్‌బూత్ డబ్బాలో సోదాలు జరిపినప్పటికి ఎలాంటి నగదు దొరకలేదని తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ అంజనేయులు తెలిపారు.

**అడ్డగుట్టలో..** అడ్డగుట్టలో బ్రైట్ రెసిడెన్సి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, తుకారాంగేట్‌లో నివాసం ఉంటున్న నక్క మధులు డబ్బులు పంచుతున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుకారాంగేట్ కొండారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ నగర పోలీస్ కమిషనర్‌కు, ఉత్తర మండలం డిసిపికి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కార్పోరేటర్ లింగాని ప్రసన్న, నక్క మధుల ఇండ్ల వద్ద పోలీస్ పికెటింగ్‌ను ఏర్పాటు చేశారు.

# నేడు కార్మికులందరికి వేతనంతో కూడిన సెలవు

**ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవు: జాయింట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి**



చిక్కడపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకోవాడానికి కార్మికులందరికి వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయడం జరిగిందని జంటనగరాల కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుకాణాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలలో పనిచేస్తున్న కార్మికులు వారు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలను ఆదేశించారు. ఒక వేళ కార్మిక శాఖ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోతే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తామని స్పష్టం చేశారు.

**కార్మికులందరు ఓటు హక్కు వినియోగించుకోవాలి-జాయింట్ కమిషనర్ చతుర్వేది**

రంగారెడ్డి జిల్లా పరిధిలోని కర్మాగారాలు, వ్యాపార సంస్థలు, వాణిజ్యసముదాయాలలో పనిచేస్తున్న కార్మికులందరు ఓటు హక్కు వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా సంయుక్త కమిషనర్ చతుర్వేది సూచించారు. కార్మికులందరికి వేతనంతో కూడిన సెలవు ప్రకటించడం జరిగిందని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఈవీఎం మిషన్లపై అవగాహణ కల్పించిన సిబ్బంది

**ఓ.యూలోని డీఆర్‌సీ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్**



తార్నాక, నవంబర్ 29 ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా గురువారం జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రెండు డీఆర్ఎస్ సెంటర్లను హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓ.యూ దూర విద్యా కేంద్రంలో సికింద్రాబాద్,ఎంబీఏ కాలేజ్‌లో సనత్‌నగర్ నియోజక వర్గాల డీఆర్‌సీ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్లలో ఉన్న సదు పాయలను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి ఈవీఎంలు, వీవీప్యాట్‌లపై అధికారులు సిబ్బందికి అవగాహణ కల్పించడంతో పాటు ఎన్నికల సామాగ్రిని అందజేశారు.

# కలలను సాకారం చేసుకునే ప్రయత్నంలో సవాళ్లను ఎదుర్కొవాలి

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద**



స్నాతకోత్సవంలో భాగంగా హాజరైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద, అవినాశ్ విద్యాసంస్థల ప్రతినిధులు

శేరిలింగంపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త : విద్యార్థులకు తమ కలలను సాకారం చేసుకునే ప్రయత్నంలో సవాళ్లను ఎదుర్కొవడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉండాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద అన్నారు. అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ తెలంగాణ రాష్ట్రంలో కామర్స్,మేనేజ్మెంట్ శిక్షణలో పేరొందిన విద్యాసంస్థలో స్నాతకోత్సవ్ పేరుతో ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు స్నాతకోత్సవాన్ని శిల్పకళావేదికలో ఘనంగా నిర్వహించారు. 2013 లో ప్రారంభించిన అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ 12 బ్రాంచ్‌లతో 20వేల మంది విద్యార్థులతో పలు కోర్సులలో శిక్షణనిస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద మాట్లాడుతూ.. విద్యార్థి దశలో అలవరచుకున్న క్రమశిక్షణద్వారా ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొని విజయం సాధించవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యతో సమకాలిన సమాజంలో ఏవిధంగా ముందుకువెళ్లాలో విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అవినాష్ విద్యా సంస్థల ద్వారా దశాబ్ధకాలంగా విద్యాసేవచేస్తున్న డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర,అద్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బాధ్యతయుతమైన పౌరులను తయారుచేయటంలో అవినాశ్ విద్యాసంస్థల అద్యాపకుల పాత్ర గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ బ్రాంచ్‌లలో ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను బంగారు పతకాల, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. గ్రూప్ టాప్ కొండూరు హారికకు గోల్డ్ మెడల్,ఆర్,వర్ష అగర్వాల్,ఏ.సాయి శ్రీయంక్‌లకు బ్రాంచ్ టాపర్‌లుగా గోల్డ్‌మెడల్స్ సాధించటంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అవినాష్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవరలతో పాటు విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, అద్యాపకులు, విద్యార్థుల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎంల పంపిణీ కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

**- పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను తీసుకెళ్లిన సిబ్బంది**

**- ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించిన కలెక్టర్**

**- ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి నిర్భయంగా ఓట్లు వేయాలి**



నార్సింగి, నవంబర్ 29 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ కళాశాలలో బుధవారం జరిగిన ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భారతి హోళికేరి పరిశీలించారు. ఇవిఎంల పంపిణీ, సిబ్బంది శిక్షణ, ఈవిఎంల పనితీరును ఐపీఎస్ అధికారి ఉత్పల్ కుమార్ నస్కర్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో ఆమె పరిశీలించారు. పంపిణీ కేంద్రంలో ఎన్నిలక సిబ్బందికి ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, శామియానాలు ఇతర అన్ని వసతులతో పాటు పిఓ, ఏపిఓ, ఓపిఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా? లేదా? అని ఆరా తీశారు. ఈవిఎంల పనితీరును దగ్గరుండి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా సామాగ్రిని సరఫరా చేశారో లేదో ఒకటికి రెండు మార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. సకాలంలో పోలింగ్ ప్రారంభమయ్యేలా చూడాలని, ఏ చిన్నపాటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సరి చేసుకోవాలని, మేజర్ సమస్యలు ఎదురైతే వెంటనే నా దృష్టికి తీసుకు రావాలని ఆర్.ఓలకు సూచించారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఓటు హక్కు పొందిన ప్రతీ ఒక్కరు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి, ఓట్లు వేయాలని కలెక్టర్ భారతి హోళికేరి సూచించారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మల్లయ్య తదితరులు ఉన్నారు.





**రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎన్నికల అధికారులకు సూచనలు చేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, ఇవిఎం మిషన్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్తున్న సిబ్బంది దృశ్యం**

# శేరిలింగంపల్లిలో ఎన్నికలకు సర్వం సన్నద్ధం

**638 పోలింగ్ స్టేషన్లు - 24 సమస్యాత్మకం**

**ఓటుహక్కును వినియోగించుకోనున్న 7.32లక్షల మంది ఓటర్లు**

**ఎన్నికల విధుల్లో దాదాపు 4,500 మంది సిబ్బంది**

**ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్**

గచ్చిబౌలి, నవంబరు 29 ప్రభాతవార్త : దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అత్యధిక ఓటర్లతో దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో మొత్తం 7.32లక్షల మంది ఓటర్లు గురువారం తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్లకోసం నియోజకవర్గం వ్యాప్తంగా 638 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు. వీటిలో 24 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తించారు. కాగా ఎన్నికల విధుల్లో 4,500మంది పోలింగ్ సిబ్బంది, 2,500మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగనుండగా, పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులను పూర్తిగా ఏర్పాటు చేసినట్లు శేరిలింగంపల్లి రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఓటరు స్లిప్పులను ఓటర్లకు అందజేయడం జరిగిందని, ఓటర్లు ప్రభుత్వం జారీచేసిన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్ తదితర 12 గుర్తింపుకార్డులలో ఏదైనా చూపించి తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. కాగా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 638 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 1800 ఈవిఎంలు, 900 వివి ప్యాట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవైనా ఈవిఎం మొరాయిస్తే వెంటనే మరో ఈవిఎంను సర్దుబాటు చేసే విధంగా సరిపడా అదనపు ఈవిఎంలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాగా గురువారం సాయంత్రం అధికారులు గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలోని స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి ఇవిఎం, వివిప్యాట్‌లను ఆయా పోలింగ్ స్టేషన్ల సిబ్బందికి అందించారు. గురువారం ఉదయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ బూత్ లోపల ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్ బయట సైతం లైవ్ వెబ్ కాస్టింగ్ కోసం 328కెమెరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వృద్దులు, వికలాంగులను ఇంటి నుంచి తీసుకువచ్చి, తిరిగి ఇంటి వద్ద వదిలిపెట్టేందుకు 138 ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లిలో మొత్తం 2,500మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు మాదాపూర్ డిసిపి గోన సందీప్ తెలిపారు.



గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియంలో ఎన్నికల సిబ్బంది సందడి

## ఖాజాగూడలో రూ.1.68కోట్ల నగదు సీజ్

గచ్చిబౌలి, నవంబరు 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున నగదును పోలీసులు సీజ్ చేస్తున్నారు. ప్రచార పర్వం ముగిసి ఓటింగ్ ముందు ఓటర్లను ప్రలోభపెట్టేం దుకు పలు రాజకీయ పార్టీలు సిద్దమయ్యాయి. ఓటర్లకు పంచేందుకు భారీ ఎత్తున డబ్బు తరలిస్తూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్నారు. తాజాగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడలో ఓ కారులో తరలిస్తున్న 1.68కోట్ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. దీనికి సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఓ ఇన్నోవా కారు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా, కారులో 1.68కోట్ల రూపాయల నగదును పోలీసులు గుర్తించారు. లభించిన నగదుకు సరైన ధృవీకరణ పత్రాలు, లెక్కలు లేకపోవడంతో నగదును పోలీసులు సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. కాగా పట్టుబడిన నగదు జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### నేడు పార్కులకు సెలవు


హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా జంటనగరాలలోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అన్ని పార్కులను మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సందర్భంగా పార్కులన్నింటిని మూసివేస్తున్నట్లు ప్రకటించారు.

# కారు గుర్తుపై ఓట్లేసి బంపర్ మెజారిటీని ఇవ్వండి

**రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తొలుకంటి ప్రకాశ్‌గౌడ్**

నార్సింగి, నవంబర్ 29 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలంతా "కారు" గుర్తుపై ఓట్లేసి నన్ను మరోమారు అసెంబ్లీకి పంపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ కోరారు. గత 15.సంవత్సరాలుగా రాజేంద్రనగర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి రేయింబవళ్లు కష్టపడ్డానని తెలిపారు. నేను చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే ఉందని, దాన్ని చూసి నన్ను గెలిపించాలని పేర్కొన్నారు. నేను తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎంపికైనప్పుడు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్నీ కుగ్రామాలే ఉండేవని, మౌళిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతుండే వారన్నారు. వేల కోట్ల రూపాయలను తీసుకు వచ్చి ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నింటిని శాశ్వత ప్రాతిపాదికన పరిష్కరించానన్నారు. ఓ ప్రణాలిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టడం వలన ఇప్పుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం హైటెక్ సిటీని తలదన్నేలా అభివృద్ధి చెందిందన్నారు. మంచినీటి సమస్యను 95.శాతం తీర్చామన్నారు. భూగర్భ డ్రైనేజి సమస్యను శాశ్వతంగా తీర్చేందుకు ప్రణాలికబద్దంగా పనులు చేయిస్తున్నామన్నారు. 24.గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా జరుగుతుందని తెలిపారు. పార్కులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్లు, కొత్త పాఠశాల భవనాలు ఇలా అన్ని మౌళిక వసతులను మెరుగు పర్చి, ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. సమైక్య పాలనలో చాలా గ్రామాలలో మట్టి రోడ్లు ఉండడం వలన ఆర్టీసి బస్సులు కూడా వెళ్లేవి కావని, ఇప్పుడు ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు వేసి ప్రజల ఇబ్బందులను దూరం చేశానని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని, సంబంధిత శాఖల అధికారులను వెంటబెట్టుకెళ్లి పరిష్కరించానని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు గత మూడుమార్లు ఆశీర్వదించినట్లే ఈ దఫా కూడా "కారు" గుర్తుపై ఓట్లేసి నన్ను బంపర్ మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ ప్రజలను కోరారు.





# ఓటర్లూ.. పదండి ముందుకు!

**ప్రతి ఎన్నికల్లోనూ ఓటింగ్‌శాతం తక్కువే**

**నగర జనం తక్కువకాదని చాటుదాం**

**గెలుపోటముల్లో మీదే కీలకపాత్ర**

హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ కోటిమందికి పైగా నివసిస్తున్న మహానగరం, ప్రతిసారి ఎన్నికల్లో మాత్రం ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదవుతుంది. ఏ ఎన్నికలైనా 50శాతానికి మించి దాటడం లేదు. ఓటర్లలో నిర్లిప్తతతో పోలింగ్ కేంద్రాలకు రావడం లేదని విమర్శలున్నాయి. చదవుకున్నవారు, ఐటీ ఉద్యోగులు, యువత నిరాశక్తత వదిలి ఉత్సాంగా ఓటు వేసేలా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈసారి ఎలాగైనా భాగ్యనగరంలో భారీగా ఓటింగ్‌శాతం నమోదయ్యేలా ప్రణాళికలు రూపొం దిస్తున్నారు. పోలింగ్ శాతం తగ్గేందుకు మూలకారణాలు వెతికి ..పోలింగ్ పెంచే చర్యలకు పదునుపెట్టారు. మహానగరంలో అధికంగా విద్యావంతులు, ఉద్యోగులున్నా .పోలింగ్‌శాతం మాత్రం పడిపోతూ వస్తుంది. 2020 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46శాతం, 2019 లోక్‌సభ ఎన్నికల్లో 45, 2018 అసెంబ్లీ పోరులో 50శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో 60శాతం నుంచి 70శాతం వరకు నమోదవుతుంటే.. హైదరాబాద్‌లో మాత్రం గణనీయంగా పతన మవుతూ వస్తుంది ఈఎన్నికల్లో ఆసంప్ర దాయానికి చరమ గీతం పాడాలన్న ఉద్దేశ్యంతో బల్దియా పక్కా ప్రణాళికలతో పనిచేస్తుంది.

**బుల్లెట్‌కన్నా.. శక్తివంతమైంది బ్యాలెట్**

బుల్లెట్‌కన్నా.. శక్తివంతమైంది బ్యాలెట్ అని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. అతుకులు గతుకులతో ఉండే రహదారులతో చీచీ ఇవేం రహదారులు..పేరుకుపోయిన మురుగుతో కాల్వల కంపు...ముఖానికి పౌడరేసుకున్న ట్లుగా అమ్మే ఇదేం దుమ్ము..పొగలు చిమ్మే కాలుష్యం.. పైపెచ్చు భరించలేని రణగొణధ్వనులుతో పట్టణాల్లో సామాన్యుడు పడే కష్టాలు నిత్యకృత్యం. బతుకుల మారవా అభివృద్ధి చెందాల్సి పట్టణాలు పల్లెలను మరిపిస్తున్నామని నిష్టూరమాడటం ఇంకేనాళ్లు..? ఎన్నికల్లో ఓటుతో సుపరి పాలనకు బీజం వేయాల్సిన సమంలో దూరంగా ఉండటం.. తదుపరి బాధపడటం భావ్యమా..?అందుకే మేల్కొనండి. ఓటుతో అభివృద్ధికి బాటు వేయండి...గత వైఫల్యాలకు చరమ గీతం పాడి వందశాతం పోలింగ్‌కు నడుం బిగించండి.

**ఒక్కఓటే కదా అనుకుంటే పొరపాటే..**

నా ఒక్కఓటే కదా..వేస్తే ఎంత వేయకుంటే ఎంతననే వారివల్లే ఇదంతా.. భవిష్యత్తును నిర్దేశించే ఓటునే అపహస్యం చేస్తే తదుపరి నష్టమెవరికీ గ్రామీణ ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్దీ నడిచి ఓటేసే వారెందరో..కానీ మహానగరంలో సకల సౌకర్యాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రం తెలియకపోయినా గూగుల్‌లో వెతికిపట్టు కునే పరిజ్ఞానం ఉంది. అలాంటప్పుడు ఓటుకెందుకు దూరంగా ఉండాలి.గతంలో ఒక్కఓటుతో ఓడిన ప్రజాప్రతినిధులు ఎందరో ..కార్పొరేటర్ ఎన్నికల్లోనూ ఒక్కఓటు ఎంతోకీలక భూమిక పోషించింది.



**సెలవనుకుంటే.. ఆశలకు సెలవే**

ఎన్నికలొచ్చాయంటే చాలు.. సెలవంటూ ముందుస్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే యువతరం ఉండటం దయనీయం. ఉద్యోగాలు,ఫీజులంటూ పోరాటం చేసే యువ విద్యార్థులు ఎన్నికలప్పుడు కనుమరు గవడవం తగునా..? విద్యావ్యవస్థలో మార్పు రావాలంటే ఓటే కదా ఆయుధం. దాదాపు అన్ని పట్టణాల్లోనూ ఓటు వినియోగించుకుం టున్న యువత సగమే..మిగతా సంగం టూర్లు ..విందుల తో కాలక్షేపం చేస్తున్నారు. ఓటు హక్కులేని విద్యార్థులు తమకు టుంబీకులకు తెలిసినవారిని ఓటుపైపు నడిపించాలి.

**'నాఓట్ "యాప్‌లో పూర్తి సమాచారం..** ఓటర్లకు మరింత దన్నుగా ఉండేందుకు వీలుగా ఎన్నికల కమీషన్ "నాఓటు" అనేయాప్ కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చింది. మొత్తం ఆరు రకాల ఐచ్ఛికాలతో రూపొందించిన దీనితో పోలింగ్‌రోజున ఓటరు సులభంగాతన ఓటు హక్కుని వినియోగించుకోవచ్చు.ప్రత్యేకించి దివ్యాంగ ఓటర్లకు ఇదిఎంతో దోహదపడనుంది.పికప్ సర్వీస్ అనేఐచ్ఛికాన్ని ప్రత్యేకంగా దివ్యాంగ ఓటర్లకోసం అందుబాటులో ఉంచారు, తమ ఎపిక్ సంఖ్యను నమోదు చేస్తే వీరిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్ళాలి అనే సందేశం స్థానిక బీఎల్వోకు వెళ్తుంది. అయితే చరవాణి నంబర్ ఓటర్ జాబితాతో అనుసధానం చేయడం తప్పనిసరి. పోలింగ్ కేంద్రానికి చేరుకోవడం కోసం ఇందులో గూగుల్ మ్యాప్‌సాయాన్ని ఉంచారు. ఈఆప్షన్‌ను ఎంచుకొని తమ పోలింగ్ కేంద్రం నమోదుచేస్తే జీపీఎస్ సాయంతో నేరుగా కేంద్రానికి చేరుకోవచ్చు. సమీపంలోని పోలింగ్‌కేంద్రం, పోలీస్ స్టేషన్, బస్టాండ్ ఎక్కడుందో తెలుసుకునేందుకు వీలుగా ఈయాప్‌ను రూపొందించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిఓటు వేసి తిరిగి తమస్థలాలకు వెళ్ళే వారికి ఇది ఎంతో దోహదపడుతుంది. యాప్‌డౌన్‌లోడ్ కోసం గూగుల్ స్టోర్‌లోకి వెళ్ళి నాఓటు అని టైప్‌చేస్తే సరిపోతుంది. ఎలాంటి రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా ఈయాప్ ద్వారా సేవలు పొందవచ్చు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I,ANCY ALEX VARGHESE D/o Geevarghese R/o 9-4-269, Regimental Bazar, Secunderabad, Hyderabad,500003,have changed my minor daughter's name about 14 years, from Rhianna Ann Roy to **NITHYA ANN ROY.**

(Ro.No.37919)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# నేడు బ్యాలెట్‌లో చేరనున్న మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థుల భవితవ్యం

సరూర్‌నగర్, నవంబర్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లు గల నియోజకవర్గాల్లో ఒకటైన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం (నెంబర్ 50) ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం నేడు జరిగే పోలింగ్‌లో నిక్షిప్తం కానుంది. ఈ నియోజకవర్గం నుండి మొత్తం 27 మంది అభ్యర్థులు బరిలో ఉన న్నప్పటికీ ప్రధానంగా త్రిముఖ పోటీ జరుగుతున్నది. అధికార బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ తరపున కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బిజెపి తరపున బిసి సామాజిక వర్గానికి చెందిన అందెల శ్రీరాములు యాదవ్‌లు పోటీ చేస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత కొత్తగా ఏర్పడిన మహేశ్వరం నియోజకవర్గం నుండి 2009వ సంవత్సరంలో మొదటి సారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి విజయం సాధించిన పి.సబితా ఇంద్రారెడ్డి అప్పట్లో వైఎస్ కేబినెట్‌లో హోం మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత 2014వ సంవత్సరంలో జరిగిన రెండవ సారి ఎన్నికల్లో సబితారెడ్డి పోటీ చేయలేదు. అప్పట్లో తీగల కృష్ణారెడ్డి టిడిపి తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించి అసెంబ్లీలో తొలిసారి అడుగుపెట్టడం జరిగింది. 2018వ సంవత్సరంలో మూడవ సారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సబితా ఇంద్రారెడ్డి విజయం సాధించి ఆ తర్వాత టిఆర్ఎస్‌లో చేరి విద్యాశాఖ మంత్రిగా కొనసాగారు. అప్పట్లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన తీగల కృష్ణారెడ్డి ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఇక బిజెపికి చెందిన అందెల శ్రీరాములు యాదవ్ విషయానికి వస్తే ఆయన 2018వ సంవత్సరంలో తొలిసారిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత నుండి ఆయన పట్టుదలతో నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి చేసి రెండవ సారి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అందెల శ్రీరాములు యాదవ్ అంగ బలం, అర్థ బలంలో ప్రత్యర్థులకు ఏ మాత్రం తీసిపోకుండా ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తున్నారు. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే అభ్యర్థి ఎంపిక అనూహ్యంగా జరిగింది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు చేవెళ్ళలో పోటీ చేసి ఆ తర్వాత మేడ్చెల్‌లో పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రస్తుతం ఈ ఎన్నికల్లో ఇక్కడికి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. పలు సార్లు ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం, ఇటు పార్టీ బలంతో పాటు అర్థబలం మెండుగా ఉన్న కిచ్చెన్నగారి రాకతో మహేశ్వరం నియోజకవర్గంలో పోటీ తీవ్రంగా మారింది. ఇక బిఎస్‌పి విషయానికి వస్తే కాంగ్రెస్ నుండి టిక్కెట్‌ను ఆశించి భంగపడి బహిష్కరించబడ్డ నేత కొత్త మనోహర్‌రెడ్డి బహుజన సమాజ్‌లో చేరి పోటీ చేస్తున్నారు. గతంలో ఆయన 2014లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. మొత్తం మీద మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ నియోజకవర్గంలో ఓటర్లు ఎటు వైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది. గురువారం జరిగే పోలింగ్‌లో ఈ ప్రధాన అభ్యర్థుల్లో ఎవరి వైపు ఎక్కువ మంది ఓటర్లు మొగ్గు చూపి వేసే ఓట్లు బ్యాలెట్ బాక్స్‌లలో నిక్షిప్తం కానున్నాయి.




## అందరు చదవాల్సిన పుస్తకం 'ఆజాదీ'

చిక్కడపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త: దేశంలో సామాన్యుల స్వాతంత్ర్య ఫలాలు అందించినప్పుడే మన దేశ స్వాతంత్ర్యానికి సార్థకత అని తెలంగాణ సాహితీ అధ్యక్షుడు కె.ఆనందాచారి అన్నారు. ప్రముఖ రచయిత కరిపె రాజ్‌కుమార్ రచించిన "ఆజాదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో డాక్టర్ రూప్‌కుమార్ డబ్బీకార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వశేజ్రై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ కాంచనపల్లి గోవర్దన్ రాజు, కొమ్మవరపు విల్సన్ రావు, ఎం.నారాయణశర్మ, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందాచారి మాట్లాడారు.


**IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S. No.5576 OF 2023**

Between:
1. Boddupalli Hari Chandan, S/o Late Boddupalli Nageswara Rao, Aged 37 years. R/o H.No. 13-1-55/E/1/C, Avanthinagar, Mothinagar, Balanagar, Medchal Malkajgiri District-500018.
...**Plaintiff**

**AND**

1. The Tahsildar, Ameerpet Mandal, Ameerpet, Hyderabad District.
2. All Concerned
3. The Branch Manager, Axis Bank Ltd. SR Nagar Branch, Plot No.2573RT, Hyderabad-500038.
...**Defendants**

To,
All the concerned

Please take notice that the above said Suit has been filed by the plaintiff against you and another to declare the legal heir of Late Boddupalli Sri Gokul and claimed to be his sole heirs and for the declaration of the same. The case stands posted to 14-12-2023 for your appearance. If any person having any objections, you are therefore directed to appear before the Hon'ble Court on 14-12-2023 at 10.30am either in person or through Advocate failing which the matter will be decided in on merits.

**(BY ORDER OF THE COURT)**
**Sd/- K. Amarnath Yadav**
**C. Shiv Raj Singh**
**C. Naveen Kumar**
Advocates
# 6-2-941/Lower Ground Floor/Shop No.13, Moghal's Emami Mansion, Opp.Shadan College, Khairathabad, Hyderabad-4.
**Cell: 9394875552, 8688205552, 7569105552. (O) 040-23325552.**

**IN THE COURT OF HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST, AT: MALKAJGIRI**
**I.A. No. 782 OF 2018 IN O.S. No. 939 OF 2022**

**Between:**
G.Sudharshan
**Petitioner/Plaintifff**
**AND**
T.Venkat Reddy & another
**Respondents/Defendants No.1 & 2**
E.Narsimha Reddy & Others
**Respondents/Proposd Defendant No.4**

To,
E.Narsimha Reddy,S/o E.Janarhan Reddy, Aged about: 30 years. Occ: Business, R/o H.No. 6-105/D, Narapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist.

That the above suit has been filed by the plaintiff seeking cancelation of a registered Sale Deed document No 9482 of 2015 dated 05.10.2015 against T.Venkat Reddy and K.Sreedhar Reddy, during the pendency on the suit K. Sreedhar Reddy alienate the suit schedule property in favor of proposed defendants therefore plaintiff filed I.A No's 781 & 782 of 2018 for impaled and amendment of suit.

Please take notice that the above case is posted on 14.12.2023 for your appearance. You have to appear by person or through your advocate on the said day at 10.30 AM before the Hon'ble court if fails to appear case will be decide as per law.

**// By order of the court//**
**Sd/- K.SANDEEP**
Advocate
H.NO.9-72/1,FLAT NO.10
STREET NO.4, H.M.T NAGAR
NACHARAM, HYDERABAD-76
**Ph: 9948213887, 7989710097.**

**IN THE COURT OF HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST AT: MALKAJGIRI**
**I.A.No. 781 OF 2018 IN O.S No 939 OF 2022**

**Between:**
G.Sudharshan
**Petitioner/plaintiff**
**AND**
T.Venkat Reddy & another
**Respondents/Defendants No.1 & 2**
E.Narsimha Reddy & Others
**Respondents/Proposd Defendant No.4**

To,
E.Narsimha Reddy,
S/o E.Janarhan Reddy
Aged about 30 years, Occ: Business
R/o H. No.6-105/D, Narapally village
Ghatkesar Mandal,
Medchal-Malkajgiri Dist.

That the above suit has been filed by the plaintiff seeking cancelation of a registered Sale Deed document No. 9482 of 2015 dated 05.10.2015 against T.Venkat Reddy and K.Sreedhar Reddy, during the pendency of the suit K.Sreedhar Reddy alienate the suit schedule property in favor of proposed defendants therefore plaintiff filed I.A.No.s 781 & 782 of 2018 for impaled and amendment of suit.

Please take notice that the above case is posted on 14.12.2023 for your appearance you have to appear by person or through your advocate on the said day at 10.30. A.M before the Hon'ble court if fails to appear case will be decide as per law.

**// By order of the court//**
**Sd/- K.SANDEEP**
Advocate
H.NO.9-72/1,FLAT NO.10
STREET NO.4, H.M.T.NAGAR
NACHARAM, HYDERABAD-76
**Ph.9948213887, 7989710097.**

**IN THE COURT THE HON'BLE II ADDL JUNIOUR CIVIL JUDGE cum XIIIADDL M.M. COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT:: ::AT::KUKATPALLY**
**O.S.No 598 OF 2023**

Between:
1. Sri. Mangu Sandeep Kumar S/o Sri. Mangu Pruthvi raj, Aged about 32 Years, Occ: Private job,
2. Smt. Mangu Soujanya D/o Sri. Mangu Pruthviraj, Aged about 31 Years, Occ: Private job,
3. Sri. Mangu Pruthviraj S/o M.Venkataiah, Aged about 63 Years, Occ: Retired Employee, Allare R/ob Flat No. G-3, Plot no 55, vishnavi residency, Viviek Nagar, Kukatpally, Near Shivalayam Taemple, kukatpally, Medchal-Malkajgiri, District 500072
...**Plaintiffs**

**AND**

1.Sub-Registrar Kukatpally, At Kukatpally, Medchal-Malkajgiri District.,
2. The MRO, Kukatpally Mandal, At Kukatpally, Medchal-Malkajgiri District
3. All Concern . .. **Defendants**

Please take the notice that the plaintiffs are filed to the above Suit for Succession Certificate and the Plaintiffs are the Legal Heirs of Diseased Smt. M.Manjula she was died on **15-02-2020** if any Person/s is/are Claiming to be the Legal Heirs of Diseased, or, having any Objection in Any Granting the said relief and approach to the above said Court, either in Person or through Advocate at **10-30 A.M. on 18- 12-2023** and file your Objections/Contentions with Documentary Proof, failing which the matter will be heard and decided ex-party.

// BY COURT ORDER//
**TALLA AJAY KUMAR GOUD**
Advocate
H.No.1-101/B, Kushaiguda, Hyderabad,
Pin No.500062, **Ph No.9440143817**
Counsel for the Plaintiffs

**IN THE COURT OF THE XII ADDL DISTRICT AND SESSIONS JUDGE, R.R.DIST, AT: L.B.NAGAR**
**E.P NO. 235 OF 2023 IN O. S.NO. 924 OF 2014**

Between:
L. Sambi Reddy
**...DECREE HOLDER/CLAIMANT**
**AND**
A. Rajani
**....JUDGMENT DEBTORS/RESPONDENTS**

TO,
1. A. Rajani, D/o Late Prem kumar, Aged about 35 Years, Occ: Employee, R/o H.No- 3-6- 43&44, Flat No:G4, Parimala Castle, SBH Colony, L.B.Nagar, R.R.District .
**....JDR**

**SALE NOTICE**

In the above mentioned EP, the decree holder has applied for the sale of below mentioned registered mortgage property to realize the Decree Debt of Rs.14,45,114/-. You are hereby informed through this sale notice to appear before the Hon'ble court on the 1 st day of December 2023 at 10:30AM, for settling the terms of the proclamation of sale as a last chance.

**E. P SCHEDULE OF IMMOVABLE PROPERTY**

All that part and parcel of Flat bearing No - 501 in the Fifth Floor, Parimala Castle, House bearing no.3-6-261/501 with plinth area of 847 Square feet including common area and car parking along with undivided share of land admeasuring 8 square yards in plot no's-5 &6 in Sy.no 49/5 apartment to house bearing no 3-6-43&44 situated at SBH Colony, L.B.Nagar, Saroornagar Revenue Mandal, under GHMC L.B.Nagar Circle, R.R.District, Telangana State and bounded by:- BOUNDARIES TO THE ENTIRE LAND:- North by : Siris Compound Wall South by : Plot No.4 East by : Plot No. 7&8 West by : 40' Wide Road. BOUNDARIES TO THEE FLAT NO. 501:- North by : Flat No.502. South by : open to Sky. East by : Staircase & Open terrace. West by : Open to Sky.

**(BY ORDER OF THE COURT)**
**T. MAHESWAR REDDY**
Advocate.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన R. రమాదేవి, W/o. భాస్కర్, R/o. దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ గారి సూచనలను అనుసరించి ఈ క్రింది బహిరంగ ప్రకటన చేయుచున్నాను.

నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు గల ప్లాట్లను కొనుగోలు చేసి దానికి బయానా చెల్లించి వాటి యజమానులు అయిన పెద్ది రాధ, W/o. శ్రీ హరి, పెద్ది అన్వేష్ కుమార్, S/o. శ్రీ హరిలతో అగ్రిమెంటు చేయించుకున్నారు. దానిపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఈ క్రింది అడ్రస్‌కు తగు ఆధారాలతో సంప్రదించగలరు. లేనిచో ఎలాంటి సమస్యలు లేవని ప్రొసీడ్ కాగలము.

**షెడ్యూలు**

పసుమాముల గ్రామంలో, ప్రస్తుతం అబ్దుల్లాపూర్‌మెట్ రెవిన్యూ మండలం, పెద్ద అంబర్‌పేట్ మునిసిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, T.S. నందు సర్వే నంబర్ 232 నందు మొత్తము 4954 చదరపు గజాల భూమి ఉంది, అన్నీ ప్లాట్ల వివరాలు కింద తెలుపబడినవి.

| S.No. | Sy.No. | Plot No. | Extent (Sq.Yards) | Boundaries |
|---|---|---|---|---|
| 1 | 232 | 13 | 280 | North:-Plot No.12, South:-Plot No.14 East:- 25 feet road, West:- others Land |
| 2 | 232 | 23 | 300 | North:-others Land, South:-25 feet road East:- Plot No.24, West:- others Land |
| 3 | 232 | 24 | 300 | North:-others Land, South:-25 feet road East:- Plot No.25, West:- Plot No.23 |
| 4 | 232 | 26 | 300 | North:-others Land, South:-25 feet road East:- Plot No.27, West:- Plot No.25 |
| 5 | 232 | 65 | 300 | North:-25 feet road, South:-Plot No.56 East:- Plot No.64, West:- Plot No.66 |
| 6 | 232 | 89 | 300 | North:-Plot No.88, South:-Plot No.90 & 91 East:- Plot No.93, West:- 25 feet road |
| 7 | 232 | 92 | 262 | North:-Plot No.93, South:-road East:- 25 feet road, West:- Plot No.91 |
| 8 | 232 | 93 | 300 | North:-Plot No.94, South:-Plot No.92 East:- 25 feet road, West:- Plot No.89 |
| 9 | 232 | 98 | 300 | North:-25 feet road, South:-Plot No.99 East:- Plot No.109, West:- 25 feet road |
| 10 | 232 | 99 | 300 | North:-Plot No.98, South:-Plot No.100 East:- Plot No.108, West:- 25 feet road |
| 11 | 232 | 102 | 300 | North:-Plot No.101, South:-Plot No.103 East:- Plot No.105, West:- 25 feet road |
| 12 | 232 | 111 | 250 | North:-Plot No.110, South:-25 feet road East:- Plot No.112, West:- 25 feet road |
| 13 | 232 | 112 | 312 | North:- Road, South:-25 feet road East:- road, West:- Plot No.110 & 111 |
| 14 | 232 | 113 | 332 | North:-25 feet road, South:-Plot No.117&118 East:- road, West:- Plot No.114 |
| 15 | 232 | 117 | 367 | North:-Plot No.113, South:- road East:- Plot No.118, West:-Plot No.115 &116 |
| 16 | 232 | 118 | 451 | North:-Plot No.113, South:-road East:- road, West:- Plot No.117 |
| | | Total | 4954 | |

**Sd/- Rapolu Bhaskar, Advocate,**
16-2-740/7, Road No.1, Kalyan Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad-500060. **Cell No.9394642029, 9848498029.**

# ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లు సర్వం సిద్ధం


పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సిబ్బంది దృశ్యం

**ఉప్పల్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలనుంచి ఈవిఎంలు, వివిప్యాట్ యంత్రాలు ఆయా కేంద్రాలకు తరలించారు. పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంల తరలింపు ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు అభిషేక్ అగస్త్య, తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి, డిసి శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. మధ్యాహ్నంనుంచి ప్రైవేటు బస్సులో ఆయా కేంద్రాలకు ఓటింగ్ యంత్రాలు తరలించారు. సిబ్బంది కోసం ప్రత్యేకంగా బోజన సదుపాయం, మంచినీటి వసతి, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా నియోజకవర్గం పరిధిలో అధికారులు ప్రకటించిన జాబితా ప్రకారం మొత్తం 510187 మంది ఓటర్లున్నారని, వీరిలో 265493 పురుషులు, 244657 మంది మహిళలు, 37 మంది ఇతరులు ఉన్నారు. వీరిలో దివ్యాంగులు 2358 మంది ఉన్నారు. వీరికోసం ప్రతిపోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 165 పోలింగ్ ప్రదేశాలున్నాయి. సున్నిత,సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు 49 ఉన్నాయని, ఈవిఎంలు మొత్తం 1158, వివిఫ్యాట్‌లు 386, కంట్రోల్ యూనిట్లు 386 ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు పార్టీల నేతలు రాకుండా అంక్షలు విధించారు. ఇదిలా ఉండగా పోలింగ్ అధికారుల కోసం యంత్రాలు తరలించేందుకు 88 రూట్లు నిర్ణయించారు. వీరి కోసం 65 పెద్ద బస్సులు, 19 చిన్న బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో యంత్రాలు మొరాయించినా ఇబ్బంది లేకుండా మరో పదిశాతం యంత్రాలు, సిబ్బందిని సిద్దంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు.

**పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించలేదని ఉద్యోగుల నిరసన :** రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించలేదని ఆరోపిస్తూ పలువురు ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఉప్పల్ ఆర్ఒ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు సక్రమంగా చేయలేదని, అధికారుల కారణంగా ఉద్యోగులకు ఓటు వేసే సదుపాయం లేకుండా పోయిందని పలువురు ఆరోపించారు. ఓటింగ్ యంత్రాలు తరలించే కేంద్రాల వద్ద ఓటు హక్కు కల్పించాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య చేరుకుని వారిని సముదాయించారు.

# నేడు అభ్యర్థుల తలరాతలు రాయనున్న ఓటరు మహాశయులు


**ఎల్‌బినగర్, నవంబరు 29 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలలో పలు పార్టీల అభ్యర్థుల తలరాతలను ఓటర్లు రాయనున్నారు. గురువారం జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 5,93,802 ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. నియోజకవర్గంలో పురుషులు 3,09,557 మహిళలు 2,84,024 ఇతరులు 131 ఓటు హక్కు కలిగి ఉన్నారు. గత 2018 ఎన్నికలలో 4,93,802 ఓటర్లు ఉండగా ఈ ఎన్నికలలో 5,93,712 మంది ఓటర్లు ఉన్నారు. ఐదేళ్ల కాలంలో సుమారు లక్ష మంది ఓటర్లు ఎల్బీనగర్ నియోజకవర్గంలో పెరిగారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి 573బూతులను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుంచి ఈవీఎం, వివి ప్యాడ్‌లను ఎన్నికల సిబ్బందికి అప్పజెప్పి, ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు పంపించే కార్యక్రమంలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రత్యేక పోలీసు బలగాలతో పాటు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల అధికారులు పోలీసు యంత్రాంగం ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.


స్టేడియంలో పరిశీలన చేస్తున్న పంకజ తదితరులు

# ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో ప్రధాన పార్టీల మధ్యే పోటీ..!
## కీలకంగా సెటిలర్ల ఓట్లు. ఓటింగ్ శాతం బట్టి ఫలితాలు

**ఉప్పల్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో ఎన్నికల ప్రచారం ముగియడంతో పోలింగ్ కోసం సర్వం సిద్ధం అవుతోంది. ఉప్పల్ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ముగించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. నెలరోజులుగా సాగిన ప్రచార పర్వంలో పలువురు హేమాహేమీలు ప్రచారం చేశారు. బిఆర్ఎస్ నుంచి మంత్రి కేటిఆర్, కాంగ్రెస్ నుంచి పిసిసి చీప్ రేవంత్‌రెడ్డి, బిజెపి నుంచి కేంద్ర మంత్రి అమిత్‌షా నియోజకవర్గం పరిధిలో ప్రచారం సాగించారు. నియోజక వర్గం ఏర్పడిన తర్వాత నాలుగోసారి జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రస్తుతం మొత్తం 510187 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 265493 పురుషులు, 244657 మంది మహిళలు, 37 మంది ఇతరులు ఉన్నారు. వీరిలో దివ్యాంగులు 2358మంది ఉన్నారు. ఇదిలా ఉండగా నియోజక వర్గంలో ఈ విడత జరిగే ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు మధ్యే పోటీ ఉంటుందని ప్రచారం జరుగుతుంది. టిఆర్ఎస్ పార్టీ బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నుంచి మాజీ కార్పొరేటర్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ రంగంలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో అధికార బిఆర్ఎస్ పార్టీ భారీ ఎత్తున ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్, బిజెపిల నుంచి పలువురు నేతలు రంగంలోకి దిగి ప్రచారం సాగించారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి బండారి లక్ష్మారెడ్డి రంగంలోకి దిగి అన్ని వర్గాలను ఏకం చేసి ప్రచారం సాగించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు సీనియర్ నేతలు పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరడంతో వారి ప్రభావం ఎంతమేరకు ఉంటుందో వేచిచూడాలి. అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ నుంచి టిక్కెట్ దక్కించుకున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఒకే ఒక్కడిగా ప్రచారం సాగించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు తనకు మేలు చేస్తుందని ఆయన భావిస్తున్నారు. అదే విధంగా గతంలో తాను చేసిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ పధకాలు తనను గెలిపిస్తాయని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు తనకే పడుతుందని బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొంటున్నారు. ఉప్పల్ సర్వేఆఫ్ ఇండియా, ఎన్‌జిఆర్ఐ, ఇసిఐఎల్, ఎఎస్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో సీమాంధ్ర సెటిలర్ల ఓట్లు టిడిపి, బిజెపికి కలిసివస్తాయని ఆయా పార్టీ నాయకులు బావిస్తున్నారు. చిలుకానగర్, ఉప్పల్, నాచారం, మౌలాలి పారిశ్రామికవాడలోని పేదల ఓట్లు కూడా అధికంగా ఉన్నాయి.

**కీలకంగా మారనున్న సెటిలర్ల ఓట్లు :** ఉప్పల్ నియోజకవర్గంలో సెటిలర్ల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఇసిఐఎల్, ఎఎస్‌రావునగర్, సర్వేఆఫ్ ఇండియా, రామంతాపూర్, హబ్సిగూడ, చర్లపల్లి,కాప్రా, మల్లాపూర్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సెటిలర్లు అధికంగా ఉన్నారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉండే ఉప్పల్‌లో చిలుకానగర్, రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్, నాచారం, ఇసిఐఎల్, ఎఎస్‌రావునగర్ తదితరప్రాంతాల్లో సెటిలర్లు అధికంగా ఉన్నారు. వీరితోపాటు కొత్తగా ఏర్పాటైన కాలనీలో వివిధ జిల్లాలనుంచి వచ్చిన ఓటర్లు అధి కంగా ఉన్నారు. స్థానికంగా ఉండే ఓట్లు 30శాతం ఉండగా, సెటిలర్ల ఓట్లు 70శాతం ఉంటున్నాయి. వీరిలో తెలంగాణతోపాటు, సీమాంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నారు. అయితే అభ్యర్థులపై సెటిలర్లు ఓట్లు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ధనవంతులు అధికంగా నివసించే హబ్సిగూడ వంటి ప్రాంతాల్లో ఓటు వేసేందుకు అక్కడి ప్రజలు అసక్తి చూపడం లేదు. గత ఎన్నికల్లో ఓటింగ్‌శాతం తగ్గిపోవడమే దీనికి కారణం. హబ్సిగూడ, ఎఎస్‌రావునగర్, ఇసిఐఎల్, కల్యాణపురి తదితర ప్రాంతాల్లో గత అసెంబ్లీ, కార్పొరేషన్ ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నిరుపేదలు అధికంగా నివసించే చిలుకానగర్, పాత ఉప్పల్, వెంకట్‌రెడ్డినగర్, ఒయు బస్తీలు, కాప్రా, మల్లాపూర్, నాచారంలో పోలింగ్ శాతం 48 శాతం కంటే అధికంగా నమోదు అయ్యింది. కొన్ని ప్రాంతాల్లో కేవలం 30 నుంచి 35 శాతం వరకే పోలింగ్ నమోదు కావడం గమన్హారం.



ఉప్పల్ అసెంబ్లీ ముఖచిత్రం

**ఈ ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెరిగినా..?**


ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు మూడు పర్యాయాలు ఎన్నికలు జరుగగా ఇంత వరకు 50శాతం మించి ఓటింగ్‌శాతం నమోదు కాలేదు. మొదటిసారి 43శాతం, రెండోసారి 47 శాతం, గత ఎన్నికల్లో 49శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. అయితే చాలా మంది ఓటు వేసేందుకు అసక్తి చూపకపోవడం, పోలింగ్ చిట్టిలు సరిగ్గా పంపిణీ చేయకపోవడంతో ఓటు వేసేందుకు వెళ్లే వారు అసిక్త కనబర్చడం లేదు. ఓటింగ్‌శాతం పెరిగితే అధికార పార్టీకి కలిసి వచ్చే అవకాశం ఉంది. ఓటింగ్‌శాతం తగ్గితే ఇతర పార్టీలకు కలిసి వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఏది ఏమైనా ఉప్పల్‌లో విజేత ఎవరో మరో ఐదు రోజుల్లో తేలనుంది.

## ఎన్నికల నిర్వహణకు పట్టి భద్రత : సిపి చౌహాన్


పంకజతో మాట్లాడుతున్న సిపి చౌహాన్

**ఎల్‌బినగర్, నవంబరు 29 ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణకు సంబంధించి పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గపరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. పోలింగ్‌కేంద్రాలకు ఈవీఎంలను తరలించేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. కేంద్రీయ బలగాలతో ప్రత్యేక బందొబస్తు ఏర్పాటు చేశామన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 3411 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని 9వేలమంది సిబ్బంది ఎన్నికల నిర్వహణకు పనిచేస్తున్నారని తెలిపారు. 25 కంపెనీల ప్రత్యేక పోలీసు బలగాలు భద్రత ఏర్పాటలో నిమగ్నమయ్యారని తెలిపారు. ఎన్నికలలో భాగంగా 144 సెక్షన్ విధించామని ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని సూచించారు. ఇప్పటివరకు రాచకొండ పరిధిలో 2000లీటర్ల మద్యం పట్టుకున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు స్థానికంగా ఉండవద్దని అన్నారు. రాచకొండ కమిషనర్ పరిధిలో ఉన్న సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక బందొబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిపి తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కేంద్ర బలగాలతో లోకల్ పోలీసుల సహాయంతో ఈవీఎం, వివి ప్యాడ్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలిస్తామన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం
## ఈవీఎం, వివి ప్యాడ్ల తరలింపు


ఈవీఎం ప్యాన్లను తీసుకువెళ్తున్న సిబ్బంది

**ఎల్‌బినగర్, నవంబరు 29 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో గురువారం జరగనున్న ఎన్నికలకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ ఆధ్వర్యంలో అన్ని ప్రణాళిక అబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ విది విధానాల గురించి సిబ్బందికి వివరించారు. ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు, వివి ప్యాడ్‌లను పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సిబ్బందికి పంపిణీ చేశారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఈవీఎంలను అందజేసే విషయంలో ఎన్నికల నిర్వహణ అధికారులు నిర్మగ్నమై ఉన్నారు.

## మలక్‌పేట నియోజకవర్గంలో 300ల పోలింగ్ కేంద్రాలతో ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు



ఎన్నికల సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డి

**మలక్‌పేట, నవంబర్ 29 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకు ని నేడు జరుగునున్న ఎన్నికల నేపథ్యంలో మలక్‌పేట నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియకు సంబందించి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాటు చేసారు. మలక్‌పేట నియోజక వర్గంలో మొత్తం 3,17,866 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,60,880, మహిళలు 1,56,972, ఇతరులు 14 మంది ఉన్నారు. మలక్‌పేట నియోజకవర్గంలో మొత్తం 300ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ లెవల్ అధికారులు 300ల మంది, పోలింగ్ బూత్ సూపర్‌వైజర్లు 30, మైక్రో అబ్జర్వర్లు 94, సెక్టోరియల్ అధికారులు 29, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు 718 మంది, అదర్ పోలింగ్ అధికారులు 718 మంది విధులు నిర్వహిస్తున్నారు. మలక్‌పేట నియోజక వర్గం ఎన్నికల అధికారిగా ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా జయంత్, జయశ్రీ, మురళీమోహన్, ఎర్షాద్‌లు వ్యవహరిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

**బరిలో 27 మంది అభ్యర్థులు ...** మలక్‌పేట నియోజకవర్గం నుండి ఎంఐఎం అభ్యర్థిగా అహ్మద్ బలాల, బిఆర్ఎస్ అభ్యర్థిగా తీగల అజిత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ అక్బర్, బిజెపి అభ్యర్థిగా సందరెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులు పోటీ చేస్తున్నారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం 27 మంది అభ్యర్థులు మలక్‌పేట నియోజక వర్గం అసె ంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్నారు.

# ఎన్నికల ఆబ్జర్వర్ సథురప్పన్ సందర్శన



వివరాలు తెలుసుకుంటున్న ఎన్నికల అబ్జర్వర్ రామ్‌కుమార్ సథురప్పన్

**ఎల్‌బినగర్, నవంబరు 29 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలు నేపథ్యంలో సరూర్‌నగర్ ఇన్‌డోర్ స్టేడియంలో రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ ఆధ్వర్యంలో బుధవారం పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎన్నికల జనరల్ ఆబ్సర్వర్ రామ్‌కుమార్ సథురప్పన్, అడిషనల్‌కలెక్టర్ ప్రతిమసింగ్ సందర్శించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యల గురించి స్థానిక అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ రవీందర్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయిశ్రీ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించారు.




విజ్ఞులైన ఎల్.బి. నగర్ నియోజకవర్గ ప్రజానీకానికి విన్నపం.
మీరు ఓటు వేసే ఆ క్షణం మనసా ! వాచా!! కర్మణా!!! ఆలోచించండి...
ఎల్బీనగర్‌లో అభివృద్ధి జరిగిందా ? లేదా ? గతంలో జరిగిన అభివృద్ధి ఎంత ?
ఇప్పుడు జరిగిన అభివృద్ధి ఎంత ? భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధి ఎంత ?

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గత 5 ఏండ్లలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, ఫ్లై ఓవర్లు, మౌలిక వసతులలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. మౌలిక వసతులు సమస్యను అధిగమించాం. 2014 ముందు ఇండ్లలో ఇన్వర్టర్లు ఉండేవి. సి.ఎం. కేసిఆర్ గారి ముందు చూపు వల్ల నేడు ఇన్వర్టర్ల బాధ తెలంగాణ ప్రజలకు తప్పింది.

శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే ఎల్.బి.నగర్ నియోజకవర్గం

అయితే భవిష్యత్తులో పెరిగే జనాభాకనుగుణంగా, ఈతరం, రాబోయే తరం కోసం చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి. అవి...

ఎల్బీనగర్‌లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు మరిన్ని కల్పించాలి. వీటితో పాటు వాటర్, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, కమ్యునిటీ హాళ్లు, ప్లే గ్రౌండ్స్ ఇంకా నిర్మించాలి. ఎల్బీనగర్‌కు ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు ఫ్లైఓవర్ల నిర్మాణం, చెరువులలో కాలుష్య నివారణ, బడుల్లో మరిన్ని వసతులు, కాలనీలలో బస్తీ దవాఖానాలు, యు.పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయాలి.

-: ట్రాఫిక్ :- రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌కు పెను సవాల్ విసిరేది ట్రాఫిక్ సమస్య. ఇది చాలా తీవ్రమైంది. దీనిని పరిష్కరించకపోతే తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయి. దీనిని అధిగమించాలంటే అడపా, దడపా కాకుండా ఇప్పటినుంచే సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకోవాలి.

ఎల్బీనగర్‌లో అత్యంత ట్రాఫిక్ ఇబ్బందులున్న ప్రాంతాలివి... + రైతుబజార్ - వనస్థలిపురం డివిజన్ + బిఎన్ రెడ్డి నగర్ సర్కిల్ - వనస్థలిపురం డివిజన్ + తెలంగాణ చౌరస్తా - హస్తినాపురం డివిజన్ + సరూర్ నగర్ పోస్టాఫీస్, సరూర్‌నగర్ డివిజన్ / లింగోజిగూడ + గాంధీబొమ్మ - సరూర్‌నగర్ + ఓమ్నీ హాస్పిటల్ దాటాక కొత్తపేట గ్రామం వెళ్లేదారిలో విపరీతమైన ట్రాఫిక్ + ఆనంద్ నగర్ చౌరస్తా - నాగోల్ డివిజన్ + కామినేని హాస్పిటల్ నుంచి మన్సూరాబాద్ వెళ్లే దారిలో విఠల్ రెడ్డి ఇంటిముందు టీ షేప్‌లో విపరీతమైన ట్రాఫిక్ సమస్య + చంపాపేట్ గ్రామంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ జంక్షన్లో విపరీతమైన ట్రాఫిక్.

ఫ్లై ఓవర్లు అవసరం ఉన్న ప్రాంతాలు... + ఆనంద్‌నగర్ జంక్షన్‌లో ఫ్లై ఓవర్ + హస్తినాపురం జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత సాగర్ కాంప్లెక్స్ వరకు ఫ్లైఓవర్ + డి మార్ట్, చంపాపేట్ నుంచి బాంటియా ఫర్నిచర్ షాప్ వరకు, బైరామల్ గూడ. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ఈ నిర్ణయాలు తీసుకోవాలి. అయితే ఇవి వారం, పది రోజుల్లో జరగవు. ఈ ఫ్లై ఓవర్లు ఆలోచన చేస్తే అది కట్టి, దాని ఫలం ప్రజలకు అందించాలంటే కనీసం 5 నుంచి 7 సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం 2023లో మనం ఉన్నాం. ఆలోచన చేసి పెట్టాం, ఆచరణలోకి రావడానికి 2030 అవుతుంది.

లైవ్ సెప్టిక్ ట్యాంకులు మన చెరువులు... చేయాలి చెరువుల సుందరీకరణ + బైరామల్ గూడ బండ్ ఏర్పాటు చేశాం, + సరూర్‌నగర్ చెరువు బండ్ నిర్మాణం జరుగుతుంది, + మన్సూరాబాద్ పెద్ద చెరువును బాగా డెవలప్ చేశాం. కానీ వీటిని మరింత బాగు చేసే ముందు, వీటిలోకి వచ్చే డ్రైనేజీ నీటిని మూసీలోకి మళ్లించాలి. ఇందులో వర్షపు నీరు మాత్రమే వచ్చేలా ప్లాన్ చేయాలి. ఇది చేయడానికి కనీసం 3-5 సంవత్సరాలు పడుతుంది. చెరువులలో నీటిని శుద్ధి చేయడానికి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్.టీ.పి) పెట్టాలి, అప్పుడు చెరువుల్లోని నీరు శుద్ధి అవుతుంది. అప్పుడుగానీ మన చెరువుల దుస్థితి మారదు.

ఈతరానికి, రాబోయే తరానికి ఈ చర్యలు చాలా అవసరం. అలా నీటిని శుద్ధి చేసి, సుందరీకరణ చేయాల్సిన చెరువులు ఇవి.

+ సరూర్‌నగర్ చెరువు + మన్సూరాబాద్ పెద్ద చెరువు + మన్సూరాబాద్ చిన్న చెరువు + నాగోల్ చెరువు + బండ్లగూడ చెరువు + కుమ్మరికుంట చెరువు + హయత్‌నగర్ చెరువు + బాతుల చెరువు + ఫతుల్లాగూడ చెరువు. + లక్ష్మీ భవాని నగర్ కాలనీ (హత్తిగూడ) చెరువు. + బైరామల్‌గూడ చెరువు.వీటిల్లోకి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి, వీటిలో సీవరేజ్ ప్లాంట్లు పెట్టాలి. వీటికి కనీసం 1000 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా.

-: స్కూల్స్ :- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి. అదనపు తరగతులు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలి, టాయిలెట్ల నిర్వహణకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

-: వైద్యం :- ఎల్బీనగర్‌లో బస్తీ దవాఖానాలు ఇంకో ఐదారు ఏర్పాటు చేయాలి. యు.పి.హెచ్.సిలు 2 ప్రాంతల్లో పెట్టాలి. ఆ ప్రాంతాలు...
1. బంజారాబస్తీ దగ్గర - బంజారాబస్తీ, అంబేద్కర్ నగర్, రంగనాయకులు గుట్ట, సుధీర్ కాలనీ, హయత్ నగర్ పాతగ్రామ హరిజన బస్తీవారికి ఉపయోగం ఉంటుంది.
2. ఫతుల్లాగూడలో, దవాఖానా కోసం స్థలం ఇప్పటికే గుర్తించాం. దీనివల్ల ఫతుల్లాగూడ గ్రామం, సర్వే నెంబర్ 58, చుట్టుప్రక్కల పేదలకు ఉపయోగం ఉంటుంది.

సీనియర్ సిటిజన్ భవన నిర్మాణం ఎల్బీనగర్ నియోజకవర్గ సీనియర్ సిటిజన్ల కోసం హయత్‌నగర్‌లో సీనియర్ సిటిజన్ భవన్ కట్టిస్తాం.

కాలుష్య రహిత ఎల్బీనగర్ హరితహారం ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, కాలుష్యాన్ని తగ్గించారు. ఇదే స్ఫూర్తితో ఎల్బీనగర్‌ను వచ్చే ఐదేళ్లలో కాలుష్యరహితంగా చేయాలన్నదే సంకల్పం కావాలి.
ఎల్బీనగర్‌లో ప్రజల అవస్థలు తగ్గించడానికి, మౌలిక వసతులు కల్పించడానికి ఇవి చేయాలి.
మరి వివిధ పార్టీల నుంచి పోటీచేస్తున్న ప్రస్తుత ఎల్.బి.నగర్ అభ్యర్థులకు ఈ సమస్యలపై అవగాహన ఉందా ? వీటిమీద ఆలోచన చేయగలరా ? పరిష్కారం సూచించగలరా ?

కాబట్టి ఎల్బీనగర్ ప్రజలారా ...అవగాహన లేనివారికి, అనుభవం లేనివారికి అధికారం ఇద్దామా ? ఆగం అవుదామా ?
విజన్ ఉండి, అనుభవం కలిగి, అమలు చేసే చిత్తశుద్ధి ఉన్న నాయకున్ని ఎన్నుకుని, అభివృద్ధి అవుదామా ?
మీరే ఆలోచించండి, నిర్ణయం తీసుకోండి, మీ అమూల్యమైన ఓటును సరైన అభ్యర్థికి వేయండి.

భవాని ప్రవీణ్
మాజీ కార్పొరేటర్ గడ్డి అన్నారం డివిజన్

పైన చెప్పిన విషయాలన్నింటి మీద సంపూర్ణమైన విషయ పరిజ్ఞానము మరియు విజ్ఞత కలిగిన మన శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి వల్లనే సాధ్యం అని ఎల్.బి. నగర్ ఓటర్లతో పాటు నేను కూడా నమ్ముతున్నాను. కాబట్టి ఈ విషయాలన్నింటినీ పరిగణలోనికి తీసుకొని శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరు. జై తెలంగాణ ....